లలితా జ్యువెలర్స్ 57వ బ్రాంచ్‌ను ప్రారంభించిన

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


బల్దియా ఉద్యోగుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన

## ఎమ్మెల్యే నాగరాజు,మేయర్ సుధారాణి





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 22 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 20 జనవరి 2025




- చివరి రోజుల వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు
- దావోస్‌కు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి బృందం
- నేటి నుంచి వరల్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు

# ముగిసిన సీఎం సింగపూర్ పర్యటన

**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్ కు బయలుదేరారు. సోమవారం దావోస్ కు చేరుకునిఅక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయలుదేరింది.సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్,

వివరాలు 2లో

## ఆ విధ్వంసం గురించి

# చింతించొద్దు



- మోడీ, చంద్రబాబు నాయకత్వంలో మూడింతల ప్రగతి సాధిస్తాం
- ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారు
- ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం
- ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా

**అమరావతి,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** విపత్తుల వేళ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బం దిని చూస్తే ప్రజలు నిశ్చింతగా ఉంటారని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సేవలను ఇతర దేశాల నేతలూ ప్రశంసించారని గుర్తుచేశారు. ఆదివారం విజయవాడ సమీపంలోని కొండపా వులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షా పాల్గొని ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అనూహ్య విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలిసిందే. అప్పుడు జరిగిన విధ్వంసం గురించి చింతించకండి. ఏపీ అభివృద్ధి కోసం సీఎం

వివరాలు 2లో



## రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి జాబితా రెడీ కాలేదు : భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి లిస్ట్ తయారు కాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏ లిస్ట్ అయినా గ్రామాల్లోనే తయార వుతుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జనవరి 26 నుంచి రైతు భరోసా,

వివరాలు 2లో

# కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం

## - బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎక్స్ వేదికగా విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని అన్నారు.ఇండియా కూటమిలో ఉన్నంతవరకు వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్ కూటమి నుంచి బయటకు రాగానే ఆప్ అవినీతి పార్టీకి వారికి



కనిపిస్తుందని విమర్శించారు. రాజకీయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక పాఠ్యపుస్తకమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన

వివరాలు 2లో

## సూపర్ గేమ్ ఛేంజర్‌గా

# రీజినల్ రింగ్ రోడ్

- ఐదు ప్యాకేజీల్లో ఉత్తర భాగం పనులు
- తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మాణం
- ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనా రూ. 7,104.06 కోట్లు
- మారనున్న గ్రామాల రూపు రేఖలు




# పల్లె నుంచి పట్నం బాట

- ముగిసిన సంక్రాంతి సెలవులు
- విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో కిటకిట



**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పల్లె నుంచి పట్నం బాట పట్టారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సెలవులు ముగిశాయి. సోమవారం నుంచి విద్యా సంస్థలు తిరిగి తెరుచుకోనున్నా యి. ఈ నేపథ్యంలో, సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వచ్చిన వారు పిల్లలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో కుటుంబాలతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. దాంతో బస్సులు, రైళ్లు క్రిక్కిరిసిపోయాయి. తిరుగు ప్రయాణ మవు తున్న వారితో విజయవాడ బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్‌లో రద్దీ విపరీతంగా పెరిగింది. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎపిఎస్ఆర్‌టిసి పలు ప్రాంతా లకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్, బెంగళూ రు, చెన్నై నగరాలకు ఆర్‌టిసి

వివరాలు 2లో



## కాంగ్రెసోళ్లు అందుకే అందినకాడికి దండుకుంటున్నారు: ఈటల

**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన మీద పట్టు ఉందా? అని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. అధికారుల మీద మంత్రులకు పట్టు ఉందా? అని అడిగారు. అధికారుల బ్రోకర్ల లాగా మారిపోయి వేధిస్తున్నారని,50 వేల నుండి 2 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. 7 నుంచి10 శాతం లంచం ఇస్తే తప్ప బిల్లు బయటకు రాని పరిస్థితి నెలకొందని, ఇళ్ళల్లో ఉండేవాళ్ళు

వివరాలు 2లో

## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ

# ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇళ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం
- హౌసింగ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కూడు గూడు గుడ్డ..గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అలాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ, క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నిక్ల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవంత్సరాల్లో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. పేదలకు ఇళ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖల్లో విలీనం చేసిందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల నిర్మాణం, అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందన్నారు.

వివరాలు 2లో

## ఘట్కేసర్‌లో రోడ్డు ప్రమాదం: 35 మందికి గాయాలు

**ఘట్కేసర్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్కేసర్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ జాతీయ రహదారిపై డిసిఎం బ్రేక్ లు ఫెయిల్ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో 35 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఉప్పునూతల గ్రామానికి చెందిన 35 మంది యాదగిరి గుట్టకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆదిలాబాద్‌లో రోడ్డు ప్రమాదం

## - 47 మంది భక్తులకు గాయాలు



**నార్నూర్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదిలా బాద్ జిల్లా నార్నూర్ మండలంలో

వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక

సోమవారం 20 జనవరి 2025

## ముగిసిన సిఎం సింగపూర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు. విజయవంతమైన సింగపూర్ పర్యటన : సింగపూర్‌లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

## కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో అనుసరిస్తున్న వైఖరే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

హామీల అమలు కోసం ఏడాది కాలంగా తెలంగాణలోని విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు ఏడాదికాలంగా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీ అవే తరహాలో హామీలను ప్రజలకు ఇస్తుందని మండిపడ్డారు. ఢిల్లీ ఓటర్లను మోసం చేయడానికి ముందు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సూచించారు.

## రేషన్ కార్డులకు ఇంకా ఎలాంటి జాబితా రెడీ కాలేదు : భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సమక్షంలోనే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నామని భట్టి తెలిపారు. భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు ఇచ్చామని చెప్పారు. ఈ నెల 26 నుంచి మొదలు కానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తారని పునరుద్ఘాటించారు.

## ఆదిలాబాద్‌లో రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. మాలేపూర్ ఘాట్‌లో యాత్రికులతో వెళ్తున్న వాహనం బోల్తాపడడంతో 47 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామానికి చెందిన 60 మంది ఆదివాసీలు జంగుబాయి ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## పసుపు బోర్డు ప్రారంభానికి పిలవకపోవడం బాధాకరం: ఎమ్మెల్సీ కవిత

**నిజామాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పసుపు బోర్డు ప్రకటనను స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం పసుపు బోర్డుపై కవిత మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. బోర్డు ప్రారంభ కార్యక్రమానికి మమ్మల్ని పిలవకపోవడం చాలా బాధాకరమని ఆమె అన్నారు. పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటు తీరును వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. పసుపు బోర్డ్ పోరాటం ప్రారంభించిందే తామని.. ఎంపీ అరవింద్ వెకిలిమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే స్పైసెస్ బోర్డు ఏర్పాటైందని.. పసుపు రైతుల కోసం త్రిముఖ వ్యూహం ఉండాలన్నారు. పసుపు పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కవిత అన్నారు. కాగా, పసుపు రైతులకు కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డును ప్రారంభించిన సంగతి తెలిసిందే.



## ఆ విధ్వంసం గురించి చింతించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబుకు ప్రధాని మోడీ అండదండలు ఉన్నాయని, నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తామని స్పష్టం చేశారు. ఆరు నెలల్లో ఏపీకి రూ.3లక్షల కోట్ల విలువైన సహకారం అందించాం. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్తామన్నారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని బుట్టదాఖలు చేసిందని, హడ్కో ద్వారా అమరావతికి రూ.27వేల కోట్ల సాయం అందిస్తున్నామన్నారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని, 2028లోపు ఏపీ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు పారిస్తామన్నారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా అన్నారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని, ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు.

# సూపర్ గేమ్ ఛేంజర్‌గా రీజినల్ రింగ్ రోడ్

- ఐదు ప్యాకేజీల్లో ఉత్తర భాగం పనులు
- తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మాణం
- ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనా రూ. 7,104.06 కోట్లు
- మారనున్న గ్రామాల రూపు రేఖలు

**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్ నిలవనుంది. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా సగం తెలంగాణను చుట్టేసేలా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఉత్తర భాగం పనులను ఐదు ప్యాకేజీల్లో చేపట్టాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు టెండర్లను సైతం ఆహ్వానించింది. గ్రీన్‌ఫీల్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ ప్రాజెక్టును తొలి దశలో నాలుగు వరుసలుగా నిర్మించనుంది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నారు. ఉత్తర భాగం మొత్తం వ్యయం అంచనాను రూ. 7,104.06 కోట్లుగా కేంద్రం నిర్ణయించింది. ఉత్తరభాగంలో నిర్మించే రీజినల్ రింగు రోడ్డుకు 11 జాతీయ, రాష్ట్ర రహదారులు కనెక్ట్ కానున్నాయి. మహానగరం హైదరాబాద్‌తో పాటు నగర శివారులోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా తక్కువ సమయంలోనే నేరుగా చేరుకోవచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు దూరాభారం చాలా వరకు తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు. రీజినల్ రింగు రోడ్డుకు అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపారరంగం మరింత వృద్ధి చెందనుందని చెబుతున్నారు. మారనున్న గ్రామాల రూపు రేఖలు : ఇంటర్‌ఛేంజ్‌ల వద్ద వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత




రూపురేఖలు మారనున్నాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా నిర్మించనున్నారు. భారత్‌మాల పరియోజన కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌ఏఐ ఈ రహదారిని నిర్మించనుంది. తెలంగాణ రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన ఎన్‌హెచ్ డివిజన్ సూచనలు, సలహాలు కూడా తీసుకుని ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రధానంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు నేషనల్ హైవేలు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. టోల్‌ప్లాజాలు, రెస్టారెంట్లు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు. ప్రస్తుతం 4 లైన్ హైవేగా నిర్మిస్తున్నా.. భవిష్యత్తులో ఆరు, ఎనిమిది వరుసలుగా పెంచుకునే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. హైదరాబాద్ మహానగరంలో ఫోర్త్ సిటీ ఇప్పుడు హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దనుంది. రాష్ట్రంలోని తొలి నెట్ జీరో సిటీ ఇదే కానుండడం గమనార్హం. నాలుగో నగరానికి హైదరాబాద్ నుంచి సులభంగా చేరుకునేందుకు ఎయిర్‌పోర్ట్ నుంచి ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ నుంచి ఫోర్త్ సిటీ ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతాలైన బేగరికంచె, మీర్‌ఖాన్‌పేట్, ముచ్చెర్ల వరకు 330 అడుగుల వెడల్పుతో దారులు వేయనున్నారు. రావిర్యాల ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్ పేట, ముచ్చర్ల, ఆమన్‌నగర్ మండలం ఆకుతోటపల్లె వద్ద ఆర్ఆర్ఆర్ కలుపుతో 40 కిలోమీటర్లు ఇందులో ఉంది. అలాగే రాజేంద్రనగర్ నుంచి ఫోర్త్ సిటీ వరకు మెట్రో మార్గాన్ని పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ క్రమంలో ఆ మూడు గ్రామాలు బంగారమయం కానున్నాయి. అక్కడి భూములు, ఇళ్ల ధరలు భారీగా పెరగనున్నాయి. 4000 ఎకరాల్లో నెట్ జీరో సిటీ నిర్మాణం : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట, బేగరికంచె గ్రామాల్లోని 4000 ఎకరాల్లో నెట్ జీరో సిటీ నిర్మాణం జరగనుంది. వచ్చే 50 సంవత్సరాల వరకు మారనున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో దశల వారీగా ఈ సిటీ అందుబాటులోకి రానుంది. ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వాటి కోసం 9 వేల ఎకరాలు కేటాయించనున్నారు. లైఫ్ సైన్సెస్ జోన్‌లో ప్రాణాధార మందుల ఉత్పత్తి, పరిశోధన చేసే కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. బేగరికంచె ప్రాంతంలో విశ్వ విద్యాలయ జోన్, వాణిజ్య నివాసాలు నిర్మాణం కోసం ఇప్పటికే భూముల ఎంపిక జరిగినట్లు సమాచారం. వినోద జోన్లు, నివాస ప్రాంతాలు, పరిశ్రమలు వంటి వాటి కోసం విద్యుత్తు సరఫరాపై ప్రణాళికలు వేస్తున్నారు. 13,972 ఎకరాల్లో నగరం నిర్మాణం : రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, ముచ్చర్ల, బేగరికంచె ప్రాంతాల్లో నాలుగో సిటీ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. మొత్తం 13,972 ఎకరాల్లో ఈ నగరం నిర్మాణం కానుంది. ఇందులో వివిధ విభాగాలు, ఉప కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భూములు కేటాయించనున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నెట్ జీరో సిటీలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. వాణిజ్య పంటలు, చెట్లు, రహదారుల వెంట మొక్కల పెంపకం వంటివి ఉండనున్నాయి. పచ్చదనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా హైదరాబాద్ నగరంతో పోలిస్తే నాలుగో నగరంలో ఉష్ణోగ్రతలను 2–3 డిగ్రీలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇళ్లు, పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ రూపకల్పన జరుగుతోంది. వ్యర్థ జలాలను శుద్ధీకరించి పునర్వినియోగించేందుకు వీలుగా టెక్నాలజీని ఉపయోగించనున్నారు.

## పల్లె నుంచి పట్నం బాట

(మొదటి పేజీ తరువాయి)

అదనపు బస్సులు నడిపింది. ఆదివారం విజయవాడ నుంచి ఆర్‌టిసి 133 అదనపు బస్సులు నడిపింది. ఈ స్పెషల్ బస్సుల్లో సాధారణ చార్జీలే వసూలు చేశారు. అయితే, ఈ అదనపు బస్సుల్లో అడ్వాన్స్ బుకింగ్ సదుపాయం ఉండదని ఆర్‌టిసి స్పష్టం చేసింది. దీంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్–విజయవాడ హైవేపై నెమ్మదిగా వాహనశ్రేణి కదిలింది. చౌటుప్పల్ పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ చోటు చేసుకుంది. సాధారణంగా ఈ టోల్‌ప్లాజా మీదుగా రోజుకు దాదాపు 36 వేల వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ నెల 9 నుంచి 19 వరకు ప్రతి రోజు 70 నుంచి 80 వేల వాహనాలు రాకపోకలు సాగించినట్లు ఎన్‌హెచ్‌ఐఏ అధికారులు వెల్లడించారు. చిట్యాల, పెద్ద కాపర్తి, చౌటుప్పల్ కూడళ్లలో సైతం వాహనాల రద్దీ నెలకొంది. తూప్రాన్ పేట, ఆందోల్ మైసమ్మ ఆలయం వద్ద వాహనాల రద్దీ కొనసాగగా, అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ కూడలిలో వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో రైల్వే శాఖ అదనపు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే చాలా రైళ్లను నడిపిస్తుండగా మరో 8 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. జనవరి 18, 19, 20 తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు ఇప్పటికే స్పష్టపర్చిన సంగతి విదితమే. అయితే భారీ సంఖ్యలో పల్లె నుంచి ప్రయాణీకులు పట్నం బాట పడుతున్న దృష్ట్యా సోమవారం సైతం ప్రయాణీకుల రద్దీ కొనసాగే అవకాశం ఉంది. అందుకనుగుణంగా ఏపిఎస్ఆర్‌టిసితో పాటు సౌత్ సెంట్రల్ రైల్వే సైతం ప్రత్యేక రవాణా సౌకర్యాలను కల్పించిన సంగతి ఈ సందర్భంగా గమనార్హం.

## కాంగ్రెసోళ్లు అందుకే అందినకాడికి దండుకుంటున్నారు: ఈటల

(మొదటి పేజీ తరువాయి)



కూడా దుఃఖానాలు తెరిచారని, అత్యంత అసమర్థ, అవినీతి, సమన్వయం లేని పాలన రేవంత్ రెడ్డి పాలన అని ఈటెల రాజేందర్ దుయ్యబట్టారు. మళ్ళీ అధికారంలోకి వస్తామో లేదో అని అందినకాడికి దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. జవహర్ నగర్ కూల్చివేతలపై ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. పేదల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది నిజాం సర్కార్ కాదు అని, బాస్ ల ఆదేశాల మేరకు పనిచేసే అధికారులు, పోలీసులు మారకపోతే శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. బిజెపి నేతలు బద్దం బాల్ రెడ్డి, దత్తాత్రేయ, నరేంద్రలు అండగా నిలబడి పేదలకు ఇల్లు ఇప్పించారని, బిజెపి నాయకులు పేదలకు అండగా ఉన్న చరిత్ర ఉందని, నిర్భందాలకు ఎదిరించి నిలబడ్డారని కొనియాడారు. ఆ గూడు చెదరగొట్టాలని ప్రయత్నిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. బిజెపి పార్టీ ఎదుగుదుల ఇష్టం లేనివారు అబద్దాల పుట్టిస్తారని, అలాంటి వాటిని తాము పట్టించుకోమన్నారు. మల్కాజిగిరిలో ఓడిచడం రేవంత్ జేజమ్మ తరం కాదు అని అప్పుడు చెప్పానని, ఇప్పుడు చెప్తున్నా.. రాబోయే రోజుల్లో బిజెపిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. రేపటి శకం బిజెపిదిననే ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు.

## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గ్యారంటీల పథకాల్లో ఇందిరమ్మ ఇళ్ల థకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సేనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..?

- ప్రజాపాలన దరఖాస్తులకూ రేషన్ కార్డులు
- ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం: మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుల గణన దరఖాస్తులతోపాటు, ప్రజాపాలన దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం అని ఎంఎల్ఏ హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా..? అని ప్రశ్నించారు. పేదలకు రేషన్ కార్డులు అందకుండా చేస్తున్నారని, కోతలు విధిస్తున్నారని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాయడంతో పాటు, పత్రికా సమావేశం నిర్వహించి నిలదీస్తే గాని ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కాలేదని ఒక ప్రకటనలో విమర్శించారు. ఆదాయ పెంపు విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్ల లక్షల మంది నిరుపేద వర్గాలు రేషన్ కార్డులకు దూరం అవుతాయని మరొక్క సారి గుర్తు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పొందేందుకు వీలుగా కెసిఆర్ ఆదాయ, భూ పరిమితి నిబంధనల్లో మార్పులు చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60 వేలు, పట్టణంలో 75 వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50 వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని పేర్కొన్నారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5 ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచారని, దీనివల్ల లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కెసిఆర్ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితితోపాటు భూ పరిమితి పెంచుతూ నిబంధనల్లో మార్పు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా ఆశాలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు.. ఇతర అల్పాదాయ వర్గాలు, పేదలు రేషన్ కార్డులు పొందే వీలు ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి పల్లెలు పట్టణాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, 20 రోజుల పనిదినాల నిబంధన తొలగించాలని, భరోసా పథకాన్ని ఉపాధి హామీకి లింకు చేయకుండా అర్హులైన అందరికీ వర్తింప చేయాలని కోరారు.

## లలితా జ్యువెలర్స్ 57వ బ్రాంచ్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ రాయపురలో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలర్స్ 57 బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, లలితా జ్యువెల్లర్స్ ఎండీ ఎం. కిరణ్‌కుమార్ తో కలసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య లలితా జ్యువెల్లర్స్ షోరూమ్ ను ప్రారంభించారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో హైదరాబాద్ తరువాత వరంగల్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఎంతో మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. వరంగల్ ప్రజలు నగల కోసం హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా లలితా జ్యువెలరీ మనకు అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రజల మన్ననలు పొందుతున్న యాజమాన్యాన్ని ఎంపీ అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన బంగారు ఆభరణాలను అందుబాటు ధరలలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో ఘనంగా లలితా జ్యువెల్లరీ షోరూం ప్రారంభం

- 57వ బ్రాంచ్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే నాయిని,మేయర్ సుధారాణి





**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ రాయపురలో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలర్స్ మార్ట్ లిమిటెడ్ 57వ బ్రాంచ్ ఆదివారం ఘనంగా ప్రారంభం అయింది. ఈ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, లలితా జ్యువెల్లర్స్ ఎండీ ఎం.కిరణ్‌కుమార్‌తో కలసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య లలితా జ్యువెల్లర్స్ షోరూమ్ ను ప్రారంభించారు.అనంతరం ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని,మేయర్ మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో హైదరాబాద్ తరువాత వరంగల్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఎంతో మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. వరంగల్ నగర ప్రజలు నగల కోసం హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా లలితా జ్యువెలరీ మనకు అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రజల మన్ననలు పొందుతున్నదని చెప్పారు. ఈ సందర్భంగా లలితా జ్యువెల్లరీ యాజమాన్యాన్ని వారు అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన బంగారు ఆభరణాలను అందుబాటు ధరలలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా అక్రమ రవాణా చేస్తున్న ఆరుగురు అరెస్ట్

- ఒక బైక్ 40 లీటర్లు గుడుంబా స్వాధీనం



**పరకాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారు ఝామున రూట్ వాచ్ నిర్వహించి నందనాయక్ తండా నుండి గీసుకొండ కు బైక్ పై గుడుంబా రవాణా చేస్తున్న భూక్యా రాజు, భూక్యా మమత లను అరెస్ట్ చేసి వారివద్ద నుండి ఒక బైక్, (20) లీటర్ల గుడుంబా ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ మేరకు జాన్ పాక లో దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న వాంకుడోత్ అఖిల్, గంద్రకోట విజయ,తేజవత్ సురేష్, తేజవత్ కస్నా అనే నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి (20)లీటర్ల గుడుంబా నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దాడులలో ఎక్సైజ్ సీఐ తాతాజీ, ఎస్సైజ్యోతి, పద్మ సిబ్బంది లక్ష్మణ చారీ, శ్రీనివాస్, సత్తయ్య పాల్గొన్నారు.



## బల్దియా ఉద్యోగుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు,మేయర్ సుధారాణి





**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని రెడ్డిపురం గ్రామ శివారు లోని టి వి ఎస్ ఎస్ గ్రౌండ్ లో బల్దియా ఉద్యోగులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ పోటీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ గుండు సుధారాణి సరదాగా కాసేపు క్రికెట్ ఆట ఆడి ఉద్యోగస్తులకు ఉత్సాహం నింపడం జరిగింది. అనంతరం డిఆర్ఎఫ్ , హార్టికల్చర్, టౌన్ ప్లానింగ్ టీమ్స్ లను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజా ప్రభుత్వ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తు క్రీడకార్లకు ప్రోత్సాహకాలు అందిస్తూ ఒక్క ఫుట్ బాల్ క్రీడాకారిణిగా మక్కువ చూపుత్తున్నారు అన్నారు. మున్సిపల్ సూపర్డెంట్ ఆనంద్, ఉద్యోగస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమ సంఘం వారి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డా. కావ్య



**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ, కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో దివ్యాంగుల ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం జిల్లా కమిటిచే రూపొందించబడిన నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బిల్ల మహేందర్, నున్న నరసమ్మ, బోనగిరి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపురెడ్డి వాసుదేవరెడ్డి, డా. లక్కిరెడ్డి సత్యం, కోశాధికారి బొప్పి ఉమారాణి, సభ్యులు పొలసాని వెంకటేశ్వర్లు, చిగురు మామిడి రాజమౌళి, సుధాకర్, తిరుమలేష్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామానికి చెందిన అంగడి వైశాలి హైదరాబాద్ లో పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం చదువుతుంది. అయితే ఇటీవల వైశాలి తల్లీ మరణించగా చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని విద్యార్థిని వైశాలికి హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో కడియం ఫౌండేషన్ ద్వారా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ. 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని, చదువుతోనే పేదరికన్ని జయించాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధతతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదాసి అరుణ యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాద కుమారస్వామి, మాచర్ల సదానందం, రమ, స్వరూప, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆల్ బిసి మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ శుక్రొద్దీన్ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ 14వ డివిజన్ రహమానియా మజీద్ లో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ విచ్చేసి ఈ సందర్భంగా పలువురు రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను, పలు సలహాలను సూచనలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్, ఎండీ కలిమోద్దీన్, కాడ శంకర్, జ్యోతి రెడ్డి, శ్రీకాంత్, ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ పెద్దలు అబ్దుల్ రహేమాన్, ఎండీ ముజీబ్ ఖద్రి తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్): వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ అమ్మవారిని ఆదివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబంతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీకి ఆలయ ఈ.ఓ శేషుభారతి, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆలయంలో అమ్మవారికి ఎంపీ డా.కడియం కావ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహామండపంలో వేదపండితులు, అర్చకులు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి మహదాశీర్వచనం నిర్వహించి తీర్ధ ప్రసాదములు అందజేశారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన శాఖాపూర్ ముదిరాజ్ సంఘం



**వెల్గటూర్, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలోని మీరాల కార్తీక్ అను వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని కాలి వేలు మరియు కంటి బొక్క విరుగగా అతని యొక్క ఆర్థిక పరిస్థితి బాగా లేనందున అతని పరిస్థితి తెలుసుకొని కార్తీక్ తల్లిదండ్రులకు ముదిరాజ్ సంఘ సభ్యులు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్తీక్ తల్లిదండ్రులు ముదిరాజ్ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలకాని సత్తయ్య, కొలకాని పోచయ్య, రంగం మధు, మీరాల రమేష్,మడిగేలా రవి, లచ్చయ్య, గౌరయ్య, శ్రీనివాస్, రాజయ్య, రాయాలింగు,మల్లేష్, రాజు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓసెన్ ఓపెన్ టెన్త్, ఇంటర్ తరగతుల పరిశీలన...

**కరీంనగర్ టౌన్, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరింనగర్ జిల్లా సుభాష్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ తరగతులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు పరిశిలించారు. చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ టెన్త్ ఇంటర్ మంచి అవకాశమని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. సెలవు రోజులలో జరుగుతున్న తరగతులను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.



# రేషన్ కార్డ్ దారులకు గుడ్ న్యూస్...

**- మాలోత్ మహాలక్ష్మి 15వ డివిజన్ ఇంచార్జీ...**



**కరీంనగర్,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. జాబితాలలో పేరు లేని వారు ఆందోళన చెందొద్దని గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. కులగన ఆధారంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కార్డులను ఇస్తామని చేశారు. ఇక పాత రేషన్ కార్డులు తొలగిస్తారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంపై మంత్రి ఉత్తమ్ కుమార్ స్పందించారు. అలాంటిదేమీ ఉండదని, పాత రేషన్ కార్డులలో కొత్త సభ్యులను చేస్తామని చెప్పారు. గత పది సంవత్స రాల టిఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా ఇవ్వలేదని మన రేవంత్ రెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన అందరికీ రేషన్ కార్డులను ఇంటింటి సర్వే ద్వారా అందిస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల విషయంలో ప్రతిపక్షాల మాటలు విని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

# నేడే 10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజ

**- విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి**





**వెల్గటూర్, జనవరి 18 (పి.సి. డబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ధర్మపురిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి, ధర్మపురి మున్సిపాలిటీలో టీ.యు.ఎఫ్.ఇ.డి.సి.నిధుల ద్వారా మంజూరు అయినా సుమారు 10 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. 1.సాయి బాబా టెంపుల్ గుడి దగ్గర2.పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర గెస్ట్ హౌస్ కి వెళ్ళు దారి,3.కూరగాయల మార్కెట్ దగ్గర4.అంగ్లోవేదిక్ స్కూల్ దగ్గర మరియు జక్కు రవి ఇంటి దగ్గర5. మూలబండ దగ్గర11 వ వార్డు6.కమలపూర్ ఇందిరమ్మ కాలనీకి వెళ్ళే ప్రవేశ దారి 7.కమలాపూర్ ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన, చిల్డ్రన్స్ పార్కు కొరకు శంకుస్థాపన,8.7వ వార్డులోనీ అప్పం వారి గల్లి,కెనాల్ పక్కన గల్లి,మిఠాయి గల్లి,వ్యవసాయ మార్కెట్,ఒడ్డేర కాలనీలో శంకుస్థాపనలు చేయనున్నారు.

# వెలిశాలలో విజిట్ అవర్ మజీద్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**టేకుమట్ల, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్) :** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఆ గ్రామ మజీద్ – ఈ – తవక్కల్ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన విజిట్ అవర్ మజీద్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యం మరియు సోదరభావం పెంపొందించడానికి ఇట్టి కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమ ఉద్దేశం ఇస్లాం మరియు ముస్లిం ల పట్ల ఉన్నటువంటి అపోహలు తొలగి, సమాజ శ్రేయస్సుకు అందరినీ ఏకతాటిమీదకి తీసుకువస్తుందని పేర్కొన్నారు.




# మాజీ ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపైన కేసు నమోదు చేయాలి...




**చొప్పదండి, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పై సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా మరియు కించపరిచే విధంగా ట్రోల్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు రామడుగు పోలీస్ స్టేషన్లో రామడుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు అర్జున్ ఆధ్వర్యంలో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లంక మల్లేశం పూడూరి మల్లేశం తడగొండ అజయ్ తడగొండ రాజు జుట్టు అంజయ్య పురాణం రమేష్ జీ అశోక్ కే శ్యాం డి ప్రభాకర్ జి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంపె జరిగే దుశ్ప్రచారాన్ని

# సంఘటితంగా ఎదుర్కోవాలి!

**● రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు**




**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనాదిగా కొనసాగుతున్న సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే శక్తులు ఆ ధర్మాన్ని చెడ్డవిగా చూపుతున్నాయని వాటిని సంఘటితంగా ఎదర్కోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నేత కెప్టెన్ లక్ష్మీకాంతరావు పిలుపునిచ్చారు. వరంగల్ పబ్లిక్ స్కూల్ సమావేశ మందిరంలో ఆదివారంనాడు ఉదయం నిర్వహించిన ఆబోపా సంస్థ (ఆల్ బ్రాహ్మణ్ అఫిషియల్ , ప్రొఫేషనల్స్ అసోసియేషన్ ) తొమ్మిదవ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సనాతన ధర్మం సర్వే జన సుఖినోభవంతు అంటే అందరి హితాన్ని కోరుతుందని ఆయన స్పష్టం చేశారు. దేవదేతలు క్షత్రియులు, ఇతర వర్గాల వారైనప్పటి వారిని కొలిచేది ప్రజలందరని అదే అందులో ముఖ్యంగా బ్రాహ్మణులు, ఇతర వర్గాల ప్రజలని తెలిపారు.కొన్ని ప్రసార మాధ్యమాలలో ఈ అంశంపై పదేపదే డిబేట్లు జరగడం సనాతన ధర్మంపై ఎవరి అభిప్రాయాలను తెలపడం జరుగుతుంది. ఈ అంశంలో వక్రీకరించి మాట్లాడే సరైన సమాదానం చెప్పాలని కోరారు. తొమ్మిది సంవత్సరాల కాలంగా ఆబోపా అనేక కార్యక్రమాలు చేపట్టి సభ్యుల మన్ననలు పొందుతున్నదని కెప్టెన్ కొనియాడారు.సభాద్యక్షులు ఆబోపా అధ్యక్షుడు లయన్ మోత్కూర్ మనోహర్ రావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేళ సంఘంలో తమ వృత్తిలో సేవలంది ఉద్యోగ విరమణ చేసిన వారితో పాటు నిష్ణాతులై వారిని ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం ఈ అవార్డులు కడిపికొండకు చెందిన కొండపర్తి కీ.శే.కొండర్తి మాధవరావు రిటైర్డ్ టీచర్, కొండపర్తి సుధాకర్ రావు వాయుసేన మాజీ ఉద్యోగి స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు అందచేశారని తెలిపారు.కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర మాజీ అధిపతి యస్.యస్.వి.యన్.శర్మ మాట్లాడుతూ.. బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థికంగా,ఉద్యోగ పరంగా నిలదొక్కుకోవాలంటే వారి ఆలోచనా విధానాలు మార్చుకోవాలని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా జీవన విధానాన్ని అకవర్చుకోవాలని కాని, పూర్వకులనుండి వస్తున్న సాంప్రదాయాలకు దూరం కాకుడదని కోరారు.ఉత్తర భారతదేశంలో అనేకమంది బ్రాహ్మణులు ఉపాధిలేక తాము ఎంచుకున్న జీవన విధానం కొనసాగిస్తున్నారని తెలిపారు.తాను ఉద్యోగ విరమణ చేసిన తరువాత ఎక్కువ సమయాన్ని పేద వారికి తనకున్న పరిజ్ఞానాన్ని పెంచేందుకు అదేవిధంగా అష్టావధానాలకొరకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.వాయు విభాగానికి చెందిన శ్రీహర్ష తన ఉద్యోగ జీవితంలో వాయుసేన ద్వారా దేశానికి సేవలను తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర రావు,సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్, చిట్టంపల్లిరవీందర్ రావు,కొండపర్తి రవీందర్, శ్రీనివాసరావు ముసిపట్ల, మోత్కూరి వెంకట్, ప్రవీణ్, జితేంద్రరావు, మహేందర్, ప్రవీణ్, ధరణీధర్ రావు,ముదిగొండ యస్ శర్మ, రంగారావు మల్లంపల్లి,కొండపర్తి శ్రీధర్, ఇందిరాదేవి, రమాదేవి, మంజుల,ప్రభతులు పాల్గొన్నారు.

# ఎస్‌టిపిపీ యాజమాన్యానిది తప్పుడు ప్రచారం..!

**రామగుండం, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత 18 వ తారీకు నాడు సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్కరోజు టోకెన్ సమ్మె సంపూర్ణంగా విజయవంతం కావడం జరిగింది. సింగరేణి యాజమాన్యం మాత్రం చావు దప్పి కళ్ళు లొట్టబోయిన విధంగా చతికిల పడ్డప్పటికీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నది. ఎస్ టి పి పి లో 1040 మంది కార్మికులు సమ్మెలో పాల్గొని ప్రధాన గేటు ముందు ధర్నా మరియు నిరసన కార్యక్రమాన్ని జరిపిన విషయం ప్రజలందరికీ తెలుసు. కానీ సమ్మె జరగలేదని ఉన్నతాధికారుల మెప్పు పొందడం కోసం ఎస్ టి పి పి యాజమాన్యం అసత్య ప్రచారం చేస్తుంది. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్ ఎం ఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాం. లేనిచో నిరవధిక సమ్మెను చేయడానికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులందరూ సమస్యలు పరిష్కారం కానట్లయితే నిరవదిక సమ్మెకు సిద్ధంగా ఉండాలని హెచ్ ఎం ఎస్ విజ్ఞప్తి చేస్తుంది. ఒక్కరోజు సమ్మెను విజయవంతం చేసిన సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికులందరికీ మరియు సహకరించిన పోలీసు సిబ్బందికి హెచ్ ఎం ఎస్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, ఎస్ టి పి పి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు, విక్రమ్, సాయి కృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డి, చిప్పకుర్తి సంపత్, నవీన్ చారి, సంతోష్, సత్యనారాయణ చారి మరియు హెచ్ఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# వాటర్ ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్



**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మండల పరిధిలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామానికి చెందిన ఎస్. ఎల్.ఐటీ, అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో సుమారు రూ. 2 లక్షల రూపాయల వ్యయంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు పాటిస్తూ పే బాక్ టు సొసైటీ అనే నినాదంతో కంపెనీ ఎస్. ఎల్.ఐటీ, అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వారు కంపెనీ ఎంప్లాయ్ అందరు ఒక గొప్ప ఆలోచన తో పల్లెలో ఉండే ప్రజలకు సచ్చమైన మంచి నీరు అందించాలనే సదు ఉద్దేశంతో ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు అందరికి అభినందించి అలాగే గ్రామంలో ఉన్న చిన్నచిన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానన్నారు. అనంతరం కంపెనీ యాజమాన్యం వారిని ఎంప్లాయ్ లను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించారు. తదనంతరం కంపెనీ యాజమాన్యం వారు ఎంప్లాయిస్ అందరూ కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజుని శాలువాతో ఘనంగా సత్కరించారు. వాటర్ ప్లాంట్ దాతలు శివకవి సంతోష్ – మమత, శివకవి లింగమ్మ – చంద్రయ్య, సందీప్ – ప్రత్యూష, సద్దుల రాఘవేందర్– శ్రీలత, కొంతల వంశీ వరప్రసాద్ రెడ్డి, వెలుకుర్తి నవీన్, ఒంటెల సన్నీ రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, రిషికేశ్ రెడ్డి, అక్కల హంసిక, గొల్ల మల్లికార్జున్ తదితరులుఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ మండల మహిళ అధ్యక్షురాలు కర్ర మాలతి – శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.డి వలిపాషా, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామ కాంగ్రెస్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వాదుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన న్యాయమూర్తి...



**కరీంనగర్ జిల్లా, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి రోజు బిజి బిజి గా ఉండే న్యాయ వాదులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలను కరీంనగర్ జిల్లా స్పెషల్ కోర్టు (ఎసిపి) న్యాయ మూర్తి కుమార్ వివేక్ పోటీలను ప్రారంభించారు. ఆదివారం స్థానిక లయోలా కళాశాల రేకుర్తి లో నిర్వహించిన న్యాయ వాదుల క్రికెట్ పోటీలను న్యాయ మూర్తులు లక్ష్మి కుమారి, బానోతు రాజేశ్వర్ క్రికెట్ పోటీలను ప్రారంబించి మొదట బ్యాట్, బౌలింగ్ వేసి న్యాయ వాదులను క్రీడ స్పూర్తి కల్పించారు. న్యాయ వాదులు ఏ, బి, సి, డి, ఈ టీమ్లుగా ఏర్పడి పోటీలు జరుగగా ఫైనల్ లో సి టీమ్ డి టీమ్ మధ్య పోటీలో సి టీం విన్నర్గా, డి టీము రన్నర్ గా గెలిచారు. కార్యక్రమం లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. క్రికెట్ ఇన్చార్జి లుగా మడిపెల్లి రవి, టి రఘువీర్ లు, ముత్యాల తిరుపతి రెడ్డి కామెంటేటర్ గా న్యాయ వాదులను అలరించారు. గెలిచిన టీమ్ లకు ఈనెల 26 న జిల్లా ప్రధాన మూర్తి బి ప్రతిమ బహుమతులు అందజేస్తారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**పరకాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 25 వసంతాల పూర్వ విద్యార్థుల అపూర్వ, అత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 25 ఏండ్ల తర్వాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. మండల పరిధిలోని రంగాపురం గ్రామ జేడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆట్టహాసంగా జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఎమోషనల్ అయ్యారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈనాడు వివిధ స్థాయిల్లో ఉన్నామని విద్యార్థులు గురువులను కొనియాడారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రవీందర్, తిరుపతి రెడ్డి, గణపతి రెడ్డి , వెంకట రాజం, రాజిరెడ్డి, సత్యనారాయణ, సాంబయ్య, రంగారావు లు పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ముగింపులో భాగంగా విద్యార్థులు ఆడి పాడి సందడి చేశారు.

# పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్-తెలంగాణ









**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఇచ్చిన హామీని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, వరంగల్ జిల్లా శాఖ కమిటీ అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం (SGPAT) కాశిబుగ్గ యూనిట్ శాఖ సమావేశం యూనిట్ అధ్యక్షులు , జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య అధ్యక్షతన స్థానిక సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, అతిథులు గా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రు సుధీర్ బాబు,యన్ సదానందం, ఆహ్వానితులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజయ్య, మట్వాడ సెక్రటరీ కుమార స్వామిలు హాజరు కాగా, 80 మందికి పైగా పెన్షనర్లు పాల్గొన్నారు. సమావేశ అధ్యక్షులు తుమ్మ వీరయ్య తమ సందేశంలో లైఫ్ సర్టిఫికెట్, ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన వివరాలను సోదాహరణంగా వివరించారు.తమ తమ ఫోన్ల ద్వారా లైఫ్ సర్టిఫికెట్ ఎలా సమర్పించాలో తెలియజేశారు. ప్రతి నెలా రెండవ ఆదివారం సమావేశం వుంటుందని, అందరూ తప్పనిసరిగా హాజరై పెన్షనర్ల కు కు సంబందించిన విషయాలు తెలుసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కర్రు సుధీర్ బాబు, యన్ సదానందంలు తమ సందేశంలో" డైరీ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన యూనిట్ బాధ్యులు, కార్యకర్తలను అభినందించారు. లైఫ్ సర్టిఫికెట్, ఇన్కమ్ ట్యాక్స్ విషయంలో బ్లూ చిప్ హనుమకొండ వారు ఉచితంగా సేవలు అందిస్తున్నారని,ఆ సేవలను వినియోగించు కోవాలని కోరారు.రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యస్ రాజయ్య, మట్వాడ కార్యదర్శి కుమార స్వామిలు సి పి యస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు పరచాలని" డిమాండ్ చేశారు. ముఖ్య అతిథి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ తమ సందేశంలో" రాష్ట్ర స్థాయిలో పెన్షనర్లు ఉద్యమించడానికి ఉమ్మడి వేదిక ఏర్పాటు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు వివరించారు. మార్చి 2024 నుండి రిటైర్ అయినవారికి పది నెలలు గడిచినా, పెన్షనరీ ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అట్టి ప్రయోజనాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని " డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల పై గరిష్ట పరిమితి లేని నగదురహిత వైద్యం అందించాలని, పి ఆర్ సి నీ జాప్యం లేకుండా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డి ఆర్ లను విడుదల చేయాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి, పెన్షనరీ బెనిఫిట్స్ కు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాశిబుగ్గ యూనిట్ ప్రధాన కార్యదర్శి ఎం డి మదార్ సాహెబ్,కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, రత్నం, డేనియల్,యాదగిరి, బ్లూ చిప్ హనుమకొండ ప్రతినిధి జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ రంగంలో షోయబుల్లాఖాన్ సేవలు అజరామరం...

- జర్నలిస్టులు సమాజానికి ఆదర్శ ప్రాయులు
- బయ్యారం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కోరం కనకయ్య







**బయ్యారం, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదని, సమాజానికి, ప్రభుత్వంనికి దిక్సూచి లాంటి వారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదని ,ఇల్లెందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బయ్యారం ప్రెస్ క్లబ్ (రి.నెం 348/2021 ) కార్యాలయంలో, 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, షోయబుల్లాఖాన్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉనికిలో షోయబుల్లా సేవలు అజరామరమని, ప్రతి జర్నలిస్టు ఆయన బాటలో నడవాలని అన్నారు. అనంతరం బయ్యారం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ మండలంలో 2021 సంవవత్సరంలో బయ్యారం ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంతో సఖ్యతతో ఇండిపెండెంట్ గా అన్ని వర్గాల వార్తలను నిత్యం అందిస్తూ జిల్లాలో పలు సంఘాలకు, అధికారులకు ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారని, ప్రెస్ క్లబ్ కమిటీని కొనియాడారు. బయ్యారం ప్రెస్ క్లబ్ కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ కు సహకరించిన దాతలు,నాయకులు సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్య ప్రవీణ్ నాయక్ ,తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నరేందర్, మంద నాగరాజు, షేర్ వెంకన్న ,చెరుకుపల్లి నరసయ్య ,నాగమణి, పెద్దినేని వెంకటేశ్వరరావు, పోతుగంటి సుమన్, గుంజా వీరస్వామి,తమ్మిశెట్టి వెంకటపతి ,వీరబోయిన సంపత్, కవిత, వేల్పుల శ్రీనివాస్, సూరం సుధాకర్ రెడ్డి , ఎర్రిపోతుల మధూకర్ రాజ్,తదితరులను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు నాయిని ఇంద్రారెడ్డి, వి.కపిల్ కుమార్,షేక్.జిలాని,బాణోత్ స్వామి ,ప్రకాష్ ,సతీష్, సందీప్ ,వినయ్,కిరణ్ తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పగడాల శీను ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దామోదర్ ఎన్ కౌంటర్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్

**బయ్యారం, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఐ (మావోయిస్టు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దామోదర్ ఏ బడే చొక్కా రావు ను, ఆయనతో పాటు మరో 17 మందిని ఛత్తీస్ ఘడ్, బీజాపూర్ జిల్లా పూజారి, కంకేర్,మారేడు బాక అడవుల్లో నిన్న బూటకపు ఎన్కౌంటర్లో కేంద్ర ప్రభుత్వం హత్యగావించింది.ఎన్కౌంటర్ లో మరణించింది మొన్న గౌతం అనీ,నిన్న మాలి అని రోజుకో విధంగా కథనాలు వెలువడుతున్నాయి. తక్షణమే ఈ ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తి చే సమగ్ర విచారణ జరిపించాలని, సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ డిమాండ్ చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా మధ్య భారతంలోని అడవులపైన,ఆ అడవుల్లోని సహజ సంపదల పైన, గనులపైన, ఖనిజాలపైన కార్పోరేట్ శక్తుల కన్ను పడ్డది. భారతదేశం ప్రపంచంలోని అన్ని దేశాలకంటే ఎంతో సుసంపన్నమైన దేశం. సకల సంపదలతో నిండివున్న దేశం. ఈ సంపదలన్నీ అనాదిగా ఆధిపత్య శక్తులు, బడా బూర్జువా, బడా భూస్వామ్య, నిరంకుశ దోపిడీ శక్తులు, పాలకవర్గాలు అనుభవిస్తూ వచ్చాయి. దేశాన్ని అనేక వందల సంవత్సరాలుగా పరిపాలించిన బ్రిటీష్, ఫ్రెంచ్, డచ్ తదితర వలస వాదులు కొల్లగొట్టారు. తెల్లదొరలు పోయిన తరువాత నల్లదొరలు ఈ దేశాన్ని తిరిగి బడా బడా విదేశీ కంపెనీలకు, కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తూ వారు దోపిడీ శక్తులతో కుమ్మక్కయ్యారు, నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా స్వదేశీ జపం చేస్తూ... విదేశీ కంపెనీలతో, స్వదేశీ పెట్టుబడిదారులతో, కార్పోరేటు శక్తులతో చేతులు కలిపింది. రామ నామం పేరుతో ప్రజలను దారి మళ్లించింది. హిందూత్వం పేరుతో దేశంలోని ప్రజలను రెచ్చగొడుతోంది. కులాల మధ్య చిచ్చు పెట్టింది. జాతుల మధ్య మంటరాజేసింది. బ్రిటీష్ పాలకుల మాదిరిగానే "విభజించు – పాలించు" అన్న కుటిల నీతిని ప్రదర్శిస్తోంది. దేశ ప్రజల ఆలోచనలను దారిమళ్లిస్తోంది. యువతకు ఉద్యోగ కల్పన చేయకుండా వారిని మత ఛాందసవాదంలోకి దింపుతోంది. సకల రంగాలను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ చేస్తోంది. చివరకు కేంద్ర ప్రభుత్వం దేశాన్ని గందరగోళంలోకి నెట్టి దేశ సంపదను ఆదాని, అంబానీ తదితరులకు టోకుగా కట్టబెడుతోంది. బ్రిటీష్ వారు అనుసరించిన ఎత్తుగడలనే ఈ హిందూ ఫాసిస్టు పాలకులు సైతం అనుసరిస్తూ దేశాన్ని పూర్తిగా దివాళా తీయిస్తున్నారు. దేశంలోని ప్రజలు, పౌరులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు అందరూ ఈ సత్యాన్ని గుర్తించాలి. దేశం హిందూ పాసిజపు ప్రమాదంలో మునిగిపోతోంది. ఈ కుట్రల్లో భాగంగానే మధ్య భారతంలో ఆదివాసీల పైన, మావోయిస్టులపైన కేంద్ర ప్రభుత్వం యుద్ధానికి దిగుతోంది. ఆదివాసీల గూడేలను తగులబెడోతోంది. ఖాళీ చేయిస్తోంది, క్యాంపులలో నిర్బంధిస్తోంది. అక్రమ కేసుల పేరిట వారిని జైళ్లల్లో కుక్కుతోంది, ప్రశ్నించడమే నేరమౌతోంది. ప్రశ్నించే గొంతులను నులిమి వేస్తోంది. దేశంలో 'ప్రజాస్వామ్యం' ప్రమాదంలో వున్నది. ఈ దేశ సంపదను కాపాడేందుకు పోరాడుతున్న ఆదివాసీలకు, ఉద్యమ కారులకు, విప్లవకారులకు సంఘీభావం ప్రకటించాలనీ, కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించాలని, బూటకపు ఎన్కౌంటర్పై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలనీ అశోక్ డిమాండ్ చేశారు.


సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
తెలంగాణ రాష్ట్ర కమిటీ

# నూతన ఎస్సై సుధాకర్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**టేకుమట్ల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల పోలీసు స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్ టేకుమట్ల బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, ఎడ్ల రాజు, శ్రీపతి రవి, బొడ్డు రాజేందర్, సాద సుదర్శన్, కరట్ల పెల్లి సాయికిరణ్, స్వామి, సునీత రెడ్డి, ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ శాస్త్రాల సుధాకర్ వదిన (శాస్త్రాల లక్ష్మయ్య భార్య) శాస్త్రాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న టేకుమట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తక్షణ సాయం కింద 50 కిలోల బియ్యాన్ని అందజేసి,కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపెల్లి వీరేశం , బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్.జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్,శాస్త్రాల సుధాకర్,సతీష్ రావు,దాసరి కుమార్,అనవేణి మొగిలి యువజన కాంగ్రెస్ నాయకులు నూనెటి రమేష్,మధుకర్,నానవేణ రాజు,పండుగ అజయ్,కోడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెలిశాల గ్రామంలో మా మస్జిద్ సందర్శనకు ఆహ్వానం అను కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల నాయకులు



**టేకుమట్ల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ముస్లిం మత పెద్దలు స్థానిక మసీదు ప్రాంగణంలో మా మస్జిద్ సందర్శనకు ఆహ్వానము అను కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు పాల్గొనడం జరిగింది పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి నాయకులు మాట్లాడుతూ ఈ మా మసీదుకు ఆహ్వానం, మంచి ఆలోచన అని ముస్లిం కుటుంబాల పట్ల మరియు ఇస్లాం పట్ల అపోహాలని తొలగించడానికి ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని అలాగే హిందూ ముస్లిం ఇరువురు ఒకటేనని అని చెప్పడం జరిగింది, ప్రజలు తమ మతాన్ని గౌరవిస్తూ ఇతర మతాలను గౌరవించడం అలవర్చుకోవాలని అన్నారు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బందెల నరేష్, ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపిటిసిలు ఆది రఘు, పోతనవెన ఐలయ్య, పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, పొన్నం చంద్రయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, పెర్కారి నర్సింగరావు, గువ్వాడి లక్ష్మణ్, మహమ్మద్ అఫ్జల్, పలు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

## హసన్ పర్తి కిట్స్ వాకర్స్ అసోషషన్ నూతన కమిటీ

**హసన్‌పర్తి, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్ పర్తి కిట్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు నాగమల్ల సుధీర్ఉపాధ్యక్షులు బొక్క కుమార్, కోమల్లా రాజేశ్వర రెడ్డి, కరట్ల పెల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గుండమీది విజయ్ మోహన్,కోశాధికారి గూడూర్ లక్ష్మీనారాయణ,సంయుక్త కార్యదర్శి కాలే యాదగిరి, అజ్మీమీర గణేష్,గొల్లపెల్లి సుదర్శన్,డైరెక్టర్స్ మస్న కుమారస్వామి, ఏరుకొండ రమేష్,గంగినేని రవికుమార్, తోకల ప్రభాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్,ముఖ్య గౌరవ సలహా దారులు బోడ యుగంధర్,ఆకుల సదానందం,కీర్తి సూరయ్య ఎన్నికయ్యారు. వీరినీ వాకర్స్ అందరు కలసి అభినందించారు.



# ఎస్సీ వర్గీకరణ చేసి తీరాల్సిందే...

- అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలి
- ఇది మాల, మాదిగల సమస్య కాదు
- "ఎస్సీ వర్గీకరణ - మేధావుల సంఘీభావ సదస్సు"లో వక్తల ఉద్ఘాటన
- పలు ప్రజా సంఘాల, బిసి సంఘాల, రాజకీయ పార్టీల సంఘీభావం



**ఖమ్మం, జనవరి 19 (పిసిడబ్ల్యూ ప్రతినిధి):** ఎస్సీ వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందేనని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఇది మాల, మాదిగల మధ్య గొడవ కాదని, రెండు కులాల సమస్యగా చూడొద్దని హితవు పలికారు. జాషువా సాహిత్య వేదిక, స్పర్శ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల జెఏసి, తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో "ఎస్సీ వర్గీకరణ – మేధావుల సంఘీభావ సదస్సు" ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పలు, కుల, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మాల, మాదిగల పంచాయతీ కాదన్నారు. కొంతమంది అలా వ్యవహరిస్తూ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అట్టడగు వర్గాలకు సమానంగా రాజ్యాంగ ఫలాలు దక్కాలనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. అందుకే సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాలతో పాటు ఎస్సీలోని అన్ని కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. అదే సందర్భంలో మాల, మాదిగలు రెండూ అణగారిన వర్గాలనేది గమనించాలన్నారు. సదస్సులు, సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అభినందనీయమని, అందరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమగ్ర సర్వే ద్వారా 91 శాతంగా బిసిలు, ఎస్సిలు, ఎస్టిలు, మైనార్టీలు ఉన్నట్లు తెలుస్తోందని, వీరంతా ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు. ఈ మేరకు ఎస్సి వర్గీకరణ పోరాటానికి సంఘీభావం తెలిపారు. సదస్సులో కాంగ్రెస్ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, చోటే బాబా, కోట రాంబాబు, బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు, సిపిఎం నుండి ఎం.సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి అవునూరి మధు, ఆప్ నుండి ఎన్.తిర్మల్, టిపిటిఎఫ్ నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నుండి గురుమూర్తి, జూనియర్ లెక్చరర్స్ నుండి నయిం పాషా, బార్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు, ప్రముఖ సిపి మందా కృష్ణ తదితరులు ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పర్శ సామాజిక అధ్యయన వేదిక నాయకులు స్పర్శ భాస్కర్, సుంకర శ్రీనివాస్, ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, జర్నలిస్ట్ యూనియన్ టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు, జాషువా సాహిత్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు, దేవిరెడ్డి విజయ్, జాషువా సాహిత్య వేదిక సభ్యులు కోంద్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, గద్దపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోల్స్ , నెట్ బాల్స్ స్పాన్సర్డ్ చేసిన యూత్ కాంగ్రెస్...

### - రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్...



**రామడుగు, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు యూత్ కాంగ్రెస్ రామడుగు మండలం అధ్యక్షులు అనుపురం పరుశు రాం గౌడ్ రామడుగు మండలం లోని దేశరాజ్ పల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి వాలీబాల్ టోర్నమెంట్ కు కావాల్సిన పోల్స్ మరియు నెట్స్,బాల్స్ లను దేశరాజుపల్లి గ్రామంలోని వాలీబాల్ క్రీడాకారులకు స్పాన్సర్డ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామడుగు గ్రామస్తులు పురెళ్ల రాజశేఖర్, మామిడి దిలీప్ కుమార్, మాదం శివ, వేముల రమేష్, గంటే మునిందర్, సిరికొండ సాయి తేజ,పంజాల సతీష్ మరియు దేశరాజ్ పల్లి గ్రామ క్రీడాకారులు మామిడి రాజశేఖర్, బండారి మధు, అజయ్ ప్రవీణ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కరీంనగర్ కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం రద్దు...



**కరీంనగర్ టౌన్, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కలెక్టరేట్‌లో సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో రద్దు చేసినట్లు తెలిపారు.

## గంగాధర గడ్డపై గోదారమ్మ పరవళ్ళు ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

- నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి జలాలను విడుదల చేసిన అధికారులు



**గంగాధర, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నారాయణపూర్ లో వ్యక్తం చేస్తున్న అన్నదాతలు నారాయణపూర్ పంపుల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి నారాయణపూర్ పంపుల వద్ద గోదారమ్మకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే రైతులు సాగుచేసిన యేసంగి పంటలకు చివరి మడి వరకు సాగునీరు అందించడానికి గంగమ్మ తల్లి గంగాధర గడ్డపై అడుగు పెట్టింది. ఈ సాయంత్రం నారాయణపూర్ రిజర్వాయర్‌కు గోదావరి జలాలను విడుదల చేయడంతో గోదారమ్మ పరవళ్ళు తొక్కింది.చొప్పదండి నియోజకవర్గంలోని రైతుల సాగుచేసిన ఇంచు భూమి కూడా ఎండిపోకూడదన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రయత్నం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లతో మాట్లాడి ఎమ్మెల్యే నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించారు.తాము సాగు చేసిన పంటలు ఎండిపోకుండా సకాలంలో నీటిని విడుదల చేయించిన మేడిపల్లి సత్యం కు రైతుల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావద్దని, రైతులు సాగు చేసిన చివరి మడి వరకు సాగునీరు అందిస్తామని భరోసా కల్పించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఏనాడు జనవరి మాసంలో నీళ్లను విడుదల చేయించలేదని పేర్కొన్నారు.పంటలకు నీరు అందించాలంటే రాళ్ల వాన పడి పంటలు నష్టపోయామని అనుకోవాలని రైతులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులది.ప్రాజెక్టు వద్ద కరెంటు సమస్య ఉన్న అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించామని తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జనాలను విడుదల చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చొప్పదండి నియోజకవర్గం రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలి



**టేకుమట్ల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగం ప్రజలకి కల్పించిన హక్కులు జన సైనికులకి తెలియచేయాలనే ఉద్దేశ్యంతో టేకుమట్ల మండల కేంద్రం లో రాజకీయ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజ్యాంగం ద్వారా ప్రజలకి కల్పించిన పంచాయతీరాజ్ విధుల గురించి అలాగే ప్రాథమిక హక్కుల గురించి జనసైనికులకి వివరించడం జరిగింది, దానితో పాటు వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ అధికారాలు, పోటీ చేయడానికి కావాల్సిన అర్హతల గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సుమారు యాభై మంది జనసైనికులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆకుల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు ఎప్పుడైతే నాయకుడికి తెలుస్తాయో అప్పుడే ప్రజల తరుపున ప్రజల హక్కుల కొరకు పోరాడగలడని తెలిపారు, రాజ్యాంగం కల్పించిన హక్కులు జనసైనికులకి తెలియచేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని, రాబోయే రోజులలో ప్రతి జనసైనికుడు ఒక నాయకుడై ప్రజల తరుపున ప్రజల హక్కుల కోసం, ప్రజా సమస్యలపై పోరాడుతారని తెలియచేసారు. పల్లెలు దేశానికి పట్టుగోమ్మలు అని, పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని తెలియచేస్తూ పంచాయతీరాజ్ విధులు గురించి తెలియచేసారు, వాటిలో ముఖ్యంగా వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్య, రోడ్ల నిర్మాణం, తాగునిటీ సరఫరా, చిన్న తరహా గ్రామీణ పరిశ్రమలు, పేదరిక నిర్మూలన గురించి, మహిళా, శిశు సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమం, షెడ్యూల్ కులాల సంక్షేమం గురించి తెలియచేసారు, వీటిని ప్రజలకి అందేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది అని, వీటిలో ఏ ఒక్కటి అందకున్నా ప్రజాప్రతినిధులని అడిగే హక్కు ప్రజలకి ఉంది అని తెలియచేసారు. ప్రజలకి వారి హక్కులు తెలియచేస్తూ, ప్రజలకి ప్రశ్నించే గుణం అలవాటు చేస్తూ ప్రజా సమస్యలపై, ప్రజల హక్కుల కొరకు జనసేన పోరాటం చేస్తుందని, అధికారం కంటే అవినీతి రహిత పాలనా కోసమే జనసేన పోరాటం అని తెలియచేసారు ఈ కార్యక్రమం లో జనసైనికులు నిమ్మల ప్రవీణ్, చారీ, మహిపాల్, దుడం రాజు, సాధిక్, రాజేష్, మనోజ్, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## Prime Badminton Arenaను ప్రారంభించిన కాంగ్రెస్ యువనేత, డాక్టర్ గోదారెడ్డి- విష్ణువర్ధన్ రెడ్డి





**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ వడ్డేపల్లిలోని పరిమళ కాలనీలో రోడ్డు నెం. 14 లో విష్ణు వర్ధన్ రెడ్డి మిత్రబృందం నూతనంగా ఏర్పాటు చేసిన PRIME BADMINTON ARENA ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు కుమార్తె డా. శ్రీ గోదా – విష్ణు వర్ధన్ రెడ్డిపాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కౌటిల్ రెడ్డి,టీ–పీసీసీ మీడియా , కమ్యూనికేషన్ చైర్మన్ కెతిడి దీపక్ రెడ్డి, ఫిషరీస్ వైస్ చైర్మన్ సిరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఏర్పాటు




**తొర్రూరు ప్రతినిధి,జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ఆటో డ్రైవర్ల అందరికీ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన పోలీస్ స్టేషన్లో రోడ్డు అభద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్సై ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పద్ధతులు మద్యం తాగి వాహనాలు నడపకుండా చూసుకోవాలని అన్నారు . సూచనలు సలహాలు ఇచ్చారు. అధ్యక్షుడు లైన్ నవీన్ కుమార్, ఎడిసిఎస్ లయన్ రేగూరి వెంకన్న, పీ జెడ్సె లయన్ ప్రతాప్ వెంకటేశ్వర్లు ,జోన్ మెంబర్ లయన్ దామోదర్ ,కోశాధికారి లైన్ శంకర్ ఆర్థిక సహాయం చే ట్రాఫిక్ రూల్స్ సంబంధించిన స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, లయన్ చిరాల శ్రీనివాస్, గంగిశెట్టి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే వేల "గొంతులు, "లక్షల డప్పుల మాదిగల డప్పు కళాకారుల మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయండి "

- ఏమ్మెస్పి సీనియర్ నాయకులు, ఆరెపల్లి పవన్ మాదిగ



**హసన్‌పర్తి, జనవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మాదిగ డప్పు కళాకారుల ఆధ్వర్యంలో జరిగే సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం కోసం హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు మాదిగ ఉప కులాలు డప్పులతో వేలాదిగా తరలివచ్చి ఎస్సీల వర్గీకరణ సాధనలో ముందు వరుసలో ఉండాలని ఏమ్మెస్పి సీనియర్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ తెలిపారు.ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ, కవులు, గాయకులు, కళాకారులు, మేధావులు, ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.ఎస్సీ ల వర్గీకరణ సామాజిక న్యాయాన్ని కోరే ఎస్సీ ఎస్టీ, బీసీ, ఆగ్రకుల మేధావులు మాతో పాటు వచ్చి. ఎస్సీ ల వర్గీకరణ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# గొప్ప సామాజిక విప్లవకాడు వేమన జయంతి వేడుక

**కాప్రా, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో వేమన జయంతి సందర్భంగా "వేమన పద్యాలకు పట్టాభిషేకం"19 1 2025 ఉదయం 11 గంటలకు సిఐటియు ఆఫీస్ హాల్ లో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత పి.బి చారి ప్రసంగించారు. వేమన పద్యాల పట్టాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభ సూచికగా ప్రముఖ కవి వి బి ఆచార్యులు, ప్రముఖ విద్యావేత్త మాజీ ప్రిన్సిపల్ పద్మ వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పి.బి చారి మాట్లాడుతూ వేమన 300 సంవత్సరాలకు పూర్వం మూఢనమ్మకాల నిర్మూలన, బ్రాహ్మణీయ భావజాలాలకు వ్యతిరేకంగానూ పోరాటం చేసిన గొప్ప విప్లవ యోధుడు అని అన్నారు. అతి సరళమైన భాషను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సాహిత్యాన్ని తీసుకువచ్చిన ప్రజా కవి వేమన అని చెప్పారు. బంగారు జింక అనేది ఉండదు అని తెలిసినా, ఆ జింక కొరకు పరుగులెత్తిన రాముడు దేవుడెట్లాయను అని వేమన ప్రశ్నించారని చెప్పారు. పిండాలు పెట్టే సాంప్రదాయాన్ని, ముహూర్తాలు పెట్టే ధోరణులను ఎండగట్టారని చెప్పారు. వేమన పద్యాలని బ్రాహ్మణీయ మనువాదులు అనగద్రొక్కినప్పటికీ ప్రజల నోటిలో తారాడటం ఫలితంగా ఆనాడు ఇంగ్లీష్ దొర బ్రౌన్ ప్రజల్లో ఉన్న వేమన పద్యాలను బయటికి తీసి గ్రంధస్తం చేశారని, బ్రౌన్ గారు తెలుగు భాషను తెలుసుకొని వేమన పద్యాలను ఇంగ్లీషులో కూడా అనువదించారని కూడా చెప్పారు. నేటి సమాజానికి కూడా వేమన పద్యాలు ఎంతో



ఉపయోగంగా ఉంటాయని చెప్పారు. నేటి పాలకులు ప్రజల్లో మతమౌఢ్యాన్ని పెంచి పోషించేందుకోసం ప్రయత్నిస్తుందని దానికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడాలని చెప్పారు. బంగారు ఆచార్యులు మాట్లాడుతూ వేమన పద్యాలు తెలుగువారికి, తెలుగుతనానికి ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టి అని చెప్పారు. పద్మ మాట్లాడుతూ వేమన పద్యాలు పాట రూపంగా చదివి వినిపించారు. కర్రె మల్లేశం గారు వేమన బోధించిన విధంగా అందరికీ విద్య అవసరమని అన్నారు. శివన్నారాయణ, శ్రీమన్నారాయణ, రుక్కయ్య, గిరీష్, శారద, గుమ్మడి హరిప్రసాద్, రోజా రాణి, ప్రొఫెసర్ మధుకర్ వేమన పద్యాలు పాటలుగా పాడి వినిపించారు. రషీద్ ద్రవిడ మాట్లాడుతూ మనువాదులు బ్రాహ్మణీయ భావజాలంతో



వేమనను సైతం తప్పుగా చిత్రీకరించే ప్రయత్నిస్తున్నారని దానిని ఎదురొడ్డాలని చెప్పారు. వేమన గారు ఆనాటికి ఈనాటికి విప్లవకారుడు అని చెప్పారు. అనంతరం వేమన పద్యాలకు పట్టాభిషేకం పట్టి వేమన పద్యాలు చదివి వినిపించిన మిత్రులందరికీ ముఖ్యఅతిథి పిబి చారి ప్రముఖ రచయిత శతాధిక నవ యువకులు రామి శెట్టి రోశయ్య గారు రచించిన పుస్తకాలను బహుమతులుగా అందించడం జరిగింది. అనంతరం వేమన చిత్రపటానికి సభికులందరూ పూలను వేసి నివాళులర్పించారు. శారద వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. గొడుగు యాదగిరిరావు, పి ఎస్ ఎన్ మూర్తి, ఎన్ శ్రీనివాస్, జి శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, రుక్కయ్య, శివన్నారాయణ, వెంకన్న, ఆచార్యులు, పద్మ, శారద, రోజా రాణి, సిహెచ్ నాగేశ్వరరావు, రషీద్ ద్రవిడ, ప్రొఫెసర్ మధుకర్, జి శివరామకృష్ణ, హరి ప్రసాద్, కర్రె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని అప్పగించిన పరకాల పోలీసులు



**పరకాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణానికి చెందిన కడల ప్రభాకర్-స్వర్ణలత వారి చిన్న కుమారుడు కడల కార్తికేయ(12) సంవత్సరాలు కందుకూరి సత్యనారాయణ సుమలత కుమారుడు భరత్ తేజ 11 సంవత్సరాలు ఇంటి నుండి గ్రౌండ్లో ఆడుకుంటామని వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి తల్లిదండ్రులు పరకాల పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించడం జరిగింది. పరకాల సిఐ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ శివకృష్ణ, బ్లూ కోర్ట్ పెట్రోల్ కార్ వారు పరకాల మొత్తం తిరగడం జరిగింది. అలాగే సీసీ కెమెరాలు సాయంతో వారు ఎటు వెళ్లారని గమనించి వారు బస్టాండ్ నుండి వేల్లంపల్లి రోడ్ లో వెళ్లినారని గుర్తించి, అటువైపు వెతకగా వారు అంబాల వద్ద బాలుడు తారసపడ్డాడు. ఈమెరకు బాలుడ్ని తల్లిదండ్రుల సమక్షంలో వారికి అప్పగించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీనివాస మిత్రుల ఘనంగా తొలి వార్షికోత్సవం రక్తదానం



**జగిత్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జగిత్యాల జిల్లా శ్రీనివాస మిత్రుల మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్. శ్రీనివాస్ జిల్లా ఉప వైద్యాధికారి , జగిత్యాల వాట్సాప్ అడ్మిన్ రాజేశుని శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ జగిత్యాల , డాక్టర్ రాచకొండ శ్రీనివాస్, ఊట్కూరి శ్రీనివాసరెడ్డి, టి ఎస్ ఎస్ చైర్మన్, డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ వార్షికోత్సవానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 300 మందికి పైగా శ్రీనివాసులు తరలివచ్చారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించి తలసేమియా భాధితులకు రక్తదానం చేసారు. రక్తదాన శిబిరంలో 40 మంది శ్రీనివాసులు పాల్గొని రక్తదానం చేసారు. రక్తదానం చేసిన వారందరికీ రెడ్ క్రాస్ సంస్థ వారి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పిట్టల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, పాత శ్రీనివాస్, గుండి శ్రీనివాస్ శర్మ, గాజుల శ్రీనివాస్ మరియు జగిత్యాల జిల్లా లోని వివిధ మండలాలనుండి వచ్చిన తదితర శ్రీనివాస పేరు గల సభ్యులు 300 మంది పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న బోర్ వెల్ వాహనం నలుగురికి గాయాలు



**జగిత్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా మాల్యాల కొండగట్టు శివారులోన జగిత్యాల - కరీంనగర్ జాతీయ రహదారి పై బోర్ వెల్ వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొంది. ఈ ప్రమాదం లో వాహనములో ఉన్న నలుగురు కూలీలకు గాయాలయ్యాయి. అందులో ఒరిస్సా కు చెందిన ఓ కూలికి తీవ్రగాయాలు కాగా వారిని 108 వాహ నంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనము కరీంనగర్ వైపునుంచి జగిత్యాల వైపు వస్తుండగా ప్రమాదం జరిగింది.

## టెంట్లు టెండరు ఖరారు

**పాపన్నపేట,జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో 2025 మాఘ అమావాస్య,మహా శివరాత్రి జాతర నిర్వహణకు దేవస్థానం ఇటీవల సీల్డ్ టెండర్లకు ఆహ్వానం పలికింది.కాగా టెంట్లు,వంట సామాగ్రి సరఫరా చేయుటకు రూ. 4.60 లక్షల కు యూసుఫ్ పేట కె.సాయిబాబా కు హక్కు కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాదికారి చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు.

## బిఆర్ఎస్ కనుమరుగైపోతుందనే భయంతో రేవంత్ రెడ్డి పరిపాలన చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

● కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి



**చిట్యాల, జనవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి. మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి అహంకారపూరితంగా వ్యవహరించి ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీలను పావుల గా వాడుకొని అధికారంలోకి వచ్చినంక వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయకపోగా ఈ రాష్ట్రాన్ని దోచుకొని ఏడు లక్షల కోట్ల అప్పులను మిగిల్చి బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగా తర్వాత కొత్తగా వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుచేసి ఆర్థిక అప్పుల్లో ఉన్న ఈ రాష్ట్రాన్ని ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలుపరుస్తూ పరిపాలనలో దూసుకుపోతూ పేద వర్గాల గుండెల్లో నిలిచిపోతున్న రేవంత్ రెడ్డి గారిని ఆయన పరిపాలన చూసి ఓర్వలేక అది తట్టుకోలేక కేటీఆర్ , హరీష్ రావులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు ముందుకు దూసుకుపోతున్న రేవంత్ సర్కారును నిత్యం గ్లోబల్ ప్రచారంతో కేటీఆర్ హరీష్ రావు లు మాట్లాడుతున్న మాటలు ఈ రాష్ట్ర ప్రజలు నిత్యం చూస్తూ ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కనుమరుగు అయిపోతుంది అనే భయంతో పిచ్చి పిచ్చి గా మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్ర ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం ఎప్పుడు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రజలందరూ బ్రహ్మరథం పట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లక్ష్మింపూర్ తండా గ్రామ శివారులోని చెంచుపల్లిలో జరుగుతున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికకు సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్ ను పరిశీలించి అధికారులను ఆదేశించారు., లబ్ధిదారుల కు జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే చెంచుపల్లి లో ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో నోడల్ అధికారి మండలంలో అందుబాటులో లేకపోకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కడిపికొండలో కాంగ్రెస్ జెండా గద్దె పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ విజయ శ్రీ-రజాలి, కంటెస్టెంట్ కార్పొరేటర్ స్వామి





**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 44వ డివిజన్ కడిపికొండ గ్రామం రాజీవ్ గృహ కల్పన ఇంద్రమ్మ కాలనీ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె పనులకు 44వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ స్వామి, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ- సయ్యద్ రజాలి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా గెలుపే ధ్యేయంగా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. అలాగే ఇందిరమ్మ కాలనీలో తెల్ల రేషన్ కార్డులు లేని వారికి రేపటినుండి దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు, యాదవ్ శ్రీనివాస రెడ్డి, గంగుల రమేష్, కట్కూరి కాలనీ పెద్దలు కర్ణాకర్, నాగేష్, నర్మెట వెంకట్, రమణ గౌడ్, సదానందం గౌడ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల సమావేశం

● హాజరైన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 19(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం బెజ్జంకి, ఇల్లంతకుంట మండల అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మానేరు బ్రిడ్జి సాధన సమితి చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి గన్నేరువరం మండలంతో పాటు వివిధ మండల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు, నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గన్నేరువరం నుండి కరీంనగర్ కు మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బ్రిడ్జి నిర్మాణం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ స్మశాన వాటిక నుండి ఒక కిలోమీటర్ పావుమేర మైసమ్మ గుట్ట వరకు గన్నేరువరం మండల కేంద్రానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే అన్ని మండల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మరియు మైలారం మల్లికార్జున స్వామి దేవస్థానం,ఖాసీంపేట శ్రీ స్వయంభు మానస దేవి ఆలయం పారువెల్ల శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వడ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయం, బేగంపేట ఆనందయ్య (మఠం) ఆలయం, బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి ఆలయం దర్శనానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా మైసమ్మ గుట్ట వద్ద ప్రభుత్వ భూమి 1000 ఎకరాల స్థలం ఉన్నందున ఈ భూమిని ప్రభుత్వం పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. దీన్ని పరిగణంలోకి తీసుకొని మొదటి ప్రాధాన్యతగా దీన్ని చేపట్టాలని కోరుతున్నారు. వీలైనంత తొందరలో బ్రిడ్జి నిర్మాణానికి సహకరించాలని మూడు మండలాల అఖిలపక్ష నాయకులు ఏకాగ్రీవంగా తీర్మానం చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్, సిపిఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సిపిఐ ఎంఎల్ బామండ్ల రవీందర్, ఇల్లంతకుంట బిజెపి మండల అధ్యక్షులు అనిల్, మైలారం మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు పురంశెట్టి బాలయ్య, గువ్వ వీరయ్య, సత్తయ్య, గన్నేరువరం బిజెపి జిల్లా నాయకులు పుల్లెల రాము, వరాల సతీష్,బీఆర్ఎస్ నాయకులు మద్రి వెంకట మల్లు, గువ్వ పరుశరాములు, సుధాకర్,బాబు తదితరులు పాల్గొన్నారు.



# పిసిసి చీఫ్,మహేష్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మారని ఎమ్మెల్యే

- **కాంగ్రెస్ పార్టీ కోసం ఎమ్మెల్యే గెలుపు కోసం పని చేసిన వారికి పదవులు ఎక్కడ?**
- **ఎమ్మెల్యేకు చెప్పిన ఫలితం లేదు: బుర్ర మల్లయ్య గౌడ్ డిమాండ్**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 19(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు కు పదవులు లేక ప్రజలకు దూరమవుతున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యేను గెలిపించుకుని కాంగ్రెస్ పార్టీకి పునర్జన్మను పోసిన కార్యకర్తలకు నేడు పదవులు లేక మూగబోయి ఉన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బుర్ర మల్లయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15. సంవత్సరాల నుంచి పార్టీలో ఉంటూ ఇతర పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీని నమ్మి మెడలో కండువా చేతిలో కాంగ్రెస్ జెండా పట్టుకుని ఎలాగైనా అధికారం తేవాలని కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు రోజురోజుకు అవమానం



ఎదురవుతుంది.. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి పదవులు కట్టబెట్టాలని సీనియర్ కార్యకర్తలు ఇటీవల మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను బుర్ర మల్లయ్య గౌడ్ అడగగా సమాధానం చెప్పలేక వెళ్ళిపోయాడు... అయినా సరే త్వరలో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తానని బుర్ర మల్లయ్య గౌడ్ స్పష్టం చేశారు.

# వార్డుల్లో అభివృద్ధి పనులకుశంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, చైర్పర్సన్

**జగిత్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణ 33,34,45 వార్డులో TUFIDC నిధులు 70 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,34 వ వార్డులో శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రజ్ఞ మున్నూరు కాపు యువజన సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి తో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా. 70 కోట్ల తో జగిత్యాల పట్టణం లో మరియు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దాదాపు 20వేల మంది ప్రజలు డబల్ బెడ్ రూం ఇండ్ల లో ఉండబోతున్నారు. మౌలిక సదుపాయాలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం అన్నారు.జగిత్యాల పట్టణం లో 5 కోట్లతో ఇందిర మహిళా శక్తి భవనం ఏర్పాటు. రైతు బజార్ తో హోల్ సేల్ మార్కెట్ అభివృద్ధి అయింది. జగిత్యాల పట్టణం లో 6500 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. అర్హులు అందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం. జగిత్యాల పట్టణం లో నలువైపులా మార్కెట్ లు,పార్కులు అభివృద్ధి చేశాం. 40 కోట్ల తో గ్రామాల్లో త్వరలోనే రహదారుల నిర్మాణం కోసం అభివృద్ధి కార్యక్రమాలు అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు, బోడ్ల జగదీష్, రజనీ నరేందర్, కుసరి అనిల్,కూతురు రాజేష్, కూతురు పద్మ,



లత జగన్, గుర్రం రాము, జుంబర్తి రాజ్ కుమార్,కోరే గంగమల్లు, అల్లేగంగసాగర్,నాయకులు క్యాదసు నాగయ్య, దుమాల రాజ్ కుమార్,వెంకన్న,ఆరుముల్ల పవన్, చిట్ల రవి,గంగం వేణు,కత్రోజ్ గిరి,సుమన్ రావు,ప్రభాత్,శరత్ రావు,రంగుమహేష్,పుల్ల మల్లయ్య,పోతునుక మహేష్ , అహమ్మద్, పవన్ గౌడ్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాంబ,రెడ్డి,శ్రీనివాన్,మహేష్,గట్టు రాజు,ఏనుగుల రాజు,జంగిలి శశి,కోటేశ్వర రావు,దాసరి ప్రవీణ్,,లవంగ శ్రీనివాస్, సంకే మహేష్,AE అనిల్, నాయకలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య ,వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉచిత విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ.జీవన్ రెడ్డిజగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల పట్టణ మరియు జగిత్యాల అర్బన్ , రూరల్ మండలం , సారంగపూర్ , బీర్పూర్ , రాయికల్ మండలాల సీఎం సహాయ నిధి 1 కోటి 85 లక్షల 20 వేల రూపాయల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతుందన్నారు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలన నడిచిందనీ. గతంలో అమలు చేసిన కార్యక్రమాలు అన్ని కొనసాగిస్తూ వాటికి అదనంగా ఈ సంవత్సర కాలంలో. రాష్ట్ర ప్రభుత్వం మనకు ప్రాథమిక హక్కులలో భాగంగా ఉచిత విద్య ఉచిత వైద్యం ఈ రెండు కల్పింప చేయడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ప్రభుత్వ పరంగా ఆరోగ్య శ్రీ లో జరిగే వైద్య సదుపాయాలను వినియోగించుకివాలి సీఎం సహాయనిది ద్వారా కొంత మాత్రమే మనకు లబ్ది చేకూరుస్తుంది కానీ ఆరోగ్య శ్రీ ద్వారా పూర్తిగా వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అండగా నిలుస్తున్నాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ



చేసిన సంక్షేమ పథకాలు వివరించారు... తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఉచిత బస్ రవాణా సౌకర్యం. 80 శాతం ప్రజలు ఉచిత విద్యుత్ పొందుతున్నారు అని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల వరకు రుణమాఫీ 85 శాతం జరిగింది అన్నారు. 2 లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి ఉంది కాని నిధుల కొరతతో మాత్రమే జాప్యం అవుతుంది అని అన్నారు. దశలవారీగా ఇవ్వడంతో ఆ డబ్బులు వడ్డీకి పోయాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంగా రుణమాఫీ చేసిందని అన్నారు. పెట్టుబడి దారులకు మాత్రమే బీజేపీ లక్షల కోట్ల అప్పుల రుణాన్ని బ్యాంకుల ద్వారా మాఫీ చేస్తుంది కానీ రైతులకు రుణమాఫీ చేసే ఆలోచన లేదు అని అన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడకుండా అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ ప్రధానిగా మన్మోహన్ ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తే 2 లక్షల పైన ఉన్న వారు కూడా రుణమాఫీ చేయవచ్చని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు రుణమాఫీ చేయడానికి సహాయం వారి బాధ్యతగా సహాయం అందించాలని అన్నారు. గతంలో ఆరోగ్య శ్రీ 5 లక్షలు ఉన్న పరిమితి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది 10 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారు. రేషన్ కార్డుల జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందవద్దని రేషన్ కార్డ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. 21వ తేదీ నుండి గ్రామసభ వార్డు సభలలో పేరు రాని వారు మళ్లీ నమోదు చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. అర్హత కలిగిన వారందరికీ గృహ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం పొందలేకపోయినా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో గల్ఫ్ లో అకాల మరణం పొందిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల సహాయం అందే విధంగా కార్యక్రమాన్ని అమలు జరిగే విధంగా చేయగలిగాను అని అన్నారు

# ఆటో కార్మికులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

- **మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ, జనవరి 19 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆటో కార్మికులకు అండగా, వారి హక్కుల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పాటుపడుతుందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బాల సముద్రంలోని బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం త్రిచక్ర పొదుపు పరస్పర సహాయ సహకార సంఘం 4వ మహాసభ కార్యక్రమ నిర్వహణ కార్యక్రమాన్ని సంఘం కో ఆర్డినేటర్ నేరెళ్ల రవీందర్ రెడ్డి, అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ సంయుక్తంగా నిర్వహించారు. మొదట సహకార రంగం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభ కార్యక్రమ ప్రారంభంలో చనిపోయిన ఆటో కార్మికులకు నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలంలో ఆటో కార్మికులకు అండగా నిలిచామని అన్నారు. ఒక్కరి కోసం అందరం అందరి కోసం అనే నినాదం త్రిచక్ర సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు సొసైటీ కొద్ది మందితో మొదలై... వేల మందికి చేరుకుందని, నేడు సంఘం సంపద దాదాపు మూడున్నర కోట్లకు చేరుకుందని తెలిపారు.ఆటో కార్మికుల జీవితాలు మార్చేందుకే సొసైటీని బలోపేతం చేశానని అన్నారు.ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా, వారి యోగక్షేమాల్లో, మంచి చెడుల్లో తోడుగా, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. త్రిచక్ర సొసైటీని రాష్ట్రంలోనే ఆదర్శమైన సొసైటీని చేసేందుకు భవిష్యత్‌లో మరింతగా కృషి చేస్తామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులకు రుణాలు, బీమా, ఇతర సౌకర్యాలతో పాటు రానున్న రోజుల్లో ఆటో కార్మికులకు అవసరమైన సేవలన్నీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు. గతంలో ఆటో కార్మికులు రుణాలకు ఇబ్బందిపడేవారని, నేడు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రిచక్ర సొసైటీ ఆధ్వర్యంలో సులభంగా రుణాలు అందించడం జరుగుతోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ గారి హయాంలో ఆటో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు.కాంగ్రె స్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయని విమర్శించారు.ప్రపంచీకరణ నానాటికీ పెరుగుతున్న క్రమంలో సముహాలను కాపాడేందుకు సహకార రంగం దోహదపడుతుందని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు 20 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు.సంఘం బాధ్యులు సంఘం రిపోర్ట్‌ను చదివి వినిపించారు. అనంతరం సంఘం ఆర్థిక నివేదికను సభ్యులకు వివరించారు. కార్యక్రమ చివరిలో చనిపోయిన ముగ్గురు సంఘ సభ్యుల కుటుంబాలకు(సభ్యునికి రూ.1లక్ష ) 3 లక్షల విలువైన బీమా చెక్కులను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. సంఘం సభ్యులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ యాకుబ్ నాయక్, అధ్యాపకులు రాజయ్య గారు, త్రిచక్ర సంఘ ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, కోశాధికారి చీకటి కుమార్, డైరెక్టర్లు కలకోట్ల జయరాం, బొల్లం సంజీవ, గుండా రమేష్, సభ్యులు రవీందర్, చక్రపాణి, గణేష్, దేవేందర్, సంజీవ , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## సురక్ష హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 19(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్ లో సురక్ష హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్.చొక్కారపు రాము దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేశారు. సురక్ష హాస్పిటల్ డాక్టర్ చోక్కారపు రాము మరియు హాస్పిటల్ సిబ్బందిని విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ భాను చైతన్య ఆధ్వర్యంలో మెమొంట్ ఇచ్చి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ గన్నేరువరం గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ చోక్కారపు రాము మాట్లాడుతూ అత్యధికంగా వృద్ధులు పాల్గొన్నారని వారికి సహకరించిన విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్ యజమాన్యానికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 12 మంది పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**జగిత్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పరిసర ప్రాంతాలకు చెందిన 12 మంది నిరు పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు ఓ ఆసుపత్రిలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నిర్వహించారు. అనంతరం ఉచిత మందులు, కంటి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అద్దాలు కౌన్సిలర్ అల్లే గంగసాగర్, డా. విజయ్, నాయకులు శ్రీనివాసరావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్, రాజమౌళి, రంగు మహేష్ చంద శేఖర్, ఏనుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి రద్దు



**జగిత్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి సర్వే కొనసాగుతున్న నేపథ్య ంలో జిల్లాలోని అధికారులందతా క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు తెలిపారు.

## టీఎస్‌టియు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జగిత్యాల, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** TSTUజగిత్యాల జిల్లా శాఖ నూతన సంవత్సర - 2025క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము మరియు టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చందూరి రాజిరెడ్డి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు. జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాస్ రెడ్డి పోచంపల్లి కొమురయ్య జిల్లా ఆర్థిక కార్యదర్శి లింగంపల్లి లచ్చయ్య నాయకులు అల్లే పరమేశ్వర్ కటకం సురేందర్ రవి సత్యనారాయణ విజయ్ మహేందర్ సాయి బి శ్రీధర్ దేవదాస్ కృష్ణారెడ్డి మరియు విశేష సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

